# శుకరహస్యోపనిషత్తు

**– డా. పైడిపాటి వేంకటా చలపతి**

**ఉపోద్ఘాతము :**

ప్రజ్ఞానం బ్రహ్మ మొదలగు మహావాక్యముల రహస్య రూపము, తెలుసుకొన్నవారమై, అది స్వరూపానుభవమగు కైవల్యం సిద్ధించుకోవడానికి త్రివిక్రమావతారుడైన శ్రీరామచంద్రపరబ్రహ్మను సేవిస్తున్నాము అన్న శ్లోకార్థముతో ఈ ఉపనిషత్తు ప్రారంభింపబడింది.

పూర్వం నారదాది మహర్షులు సర్వాత్మకుడైన చతుర్ముఖ బ్రహ్మను దర్శించి విదేహముక్తుడైన శ్రీశుకమహర్షి యొక్క ఆత్మజ్ఞానవిశేషవివరణాత్మకమైన శ్రీశుకరహస్యోపనిషత్ హృదయాన్ని బోధించమని ప్రార్థించారు. పూర్వం మహాతేజోసంపన్నులైన వేదవ్యాసభగవానులు సాంబశివుని సమీపించి తన కుమారుడైన శుకునకు బ్రహ్మోపదేశము చేయమని ప్రార్థించారు. అయితే పరమేశ్వరుడు వ్యాసమహర్షితో సాక్షాత్ శాశ్వతబ్రహ్మము అను కైవల్యం గురించి బ్రహ్మోపదేశము చేస్తాను. దీని చేత నీ కుమారుడు తండ్రీ, కుమారుడు మొదలగు సర్వబంధములను దాటి స్వయమాత్మప్రకాశసంపన్నుడౌతాడు అని తెలిపారు. తన కుమారుడు శుకుడు సర్వజ్ఞుడై, సారూప్య, సామీప్య, సాలోక్య, సాయుజ్యములను చతుర్విధ ముక్తిని పొందటం తనకంగీకారమే అని వ్యాసులు తెలుపగా పరమశివుని నుండి శుకుడు ఉపనయన సంస్కారబ్రహ్మోపదేశమును పొంది ప్రణవమంత్రార్థాన్ని తెలుసుకొని ధన్యుడయ్యాడు. భక్తితో పరమేశ్వరునికి ప్రదక్షిణ చేసి స్వామీ, ప్రణవపరమార్థాన్ని, తత్త్వమసి మహావాక్యముల తాత్త్వికార్థాన్ని, ప్రజ్ఞానం బ్రహ్మ ఇత్యాది గూఢార్థములను, మీరు బోధించగా తెలుసుకొన్నాను. బ్రహ్మోపదేశంలో ఉదహరింపబడిన షడంగములు

వాటి యథాక్రమాన్ని వినాలని కోరుకుంటునాన్ను. కనుక వినుటకు అర్హమైన రహస్యములగు బ్రహ్మజ్ఞానతత్త్వార్థములు, తత్త్వమసు షడంగన్యాసమును బోధించమని ప్రార్థించాడు. సదాశివుడు పరమసంతోషంతో వేదగర్భితమైన పరమరహస్యాన్నే నీవు కోరావు కనుక తత్త్వమసి అనుభవసిద్ధికి వేదాంతమార్గమై ఉన్న షడంగన్యాసమును తెలియజేస్తున్నాను అని ఇలా బోధించసాగారు.

ఏ మంత్రమునైనా ఋషి, ఛందస్సు, దేవత, బీజము, శక్తి, కీలకము అను ఆరు అంగములు లేకుండగా ఉపదేశము చేయరాదు. మహావాక్యములను కూడా గురవు షడంగయుక్తంగానే ఉపదేశం చేయాలి. శిష్యుడు ఉపాసించాలి. ఈ రహస్యోపనిషత్ ప్రతిపాదిస్తున్న ధ్యానవస్తువైన పరబ్రహ్మము యొక్క ధ్యానవిధిని అనుసరించు వారికి తీర్థ, మంత్ర, శ్రుత, జపముల వంటి పుణ్యహేతువులతో పని ఉండదు. **ఏకవారజపేనైవ ఋష్యాది ధ్యానతశ్చ యత్** అన్న వాక్యాన్ని అనుసరించి షడంగపూర్వకంగా ఆత్మను ధ్యానిస్తూ మహావాక్యజపమును రోజుకు ఒకసారి చేయడం చేత అతి త్వరగా సిద్ధి లభిస్తుంది. నిరంతరాభ్యాసికి శివోఽహమ్ స్వాభావికమౌతుంది. బ్రహ్మము ప్రతి జీవుని యందు మూడు ముఖ్యలక్షణములతో ప్రదర్శితమౌతున్నది. 1. సత్యం బ్రహ్మ, 2. జ్ఞానం బ్రహ్మ, 3. అనంతం బ్రహ్మ ఇదియే **సత్యంజ్ఞానమనంతంబ్రహ్మ** అనుమహావాక్యము. తెలుసుకొనుచున్నవాడు, తెలియబడునది కలిపి జ్ఞానము. ఈ దృశ్యమంతా ఆత్మయొక్క జ్ఞానానంద స్వరూపమే.

తత్త్వమసి అన్న మహావాక్యమంత్రములోని ప్రథమషడంగన్యాసము **తత్** పదమహామంత్రమునకు ఋషి, దేవత, బీజము, శక్తి, కీలకములను షడంగములను వివరిస్తూ, ధ్యానంలో ఆత్మగువును నమస్కరిస్తూ ఉపాసనా విధానాన్ని తెలియజేశారు. 1. ప్రజ్ఞానం బ్రహ్మ, 2. ఆహం బ్రహ్మాస్మి, 3. తత్త్వమసి, 4. అయమాత్మా బ్రహ్మ అను నాలుగు మహావాక్యముల అర్థాన్ని భావనాయుక్తంగా ముముక్షువు జపిస్తే శివసాయుజ్యమను ముక్తికి దగ్గరౌతాడు.

తత్త్వమసి అన్న మహావాక్యమంత్రములోని ద్వితీయషడంగన్యాసము త్వం పదమహామంత్రమునకు ఋషి, దేవత, బీజము, శక్తి, కీలకములను షడంగములను వివరిస్తూ దాని ఉపాసనా విధానాన్ని తెలియజేశారు.

తత్త్వమసి అన్న మహావాక్యమంత్రములోని తృతీయషడంగన్యాసము అసి పదమహామంత్రమునకు ఋషి, దేవత, బీజము, శక్తి, కీలకములను షడంగములను వివరిస్తూ దాని ఉపాసనా విధానాన్ని తెలియజేశారు. ఈ విధంగా మహావాక్య షడంగాలను ఈ ఉపనిషత్తులో తెలుపబడింది. సమస్తజీవుల యందు ప్రకాశమై వెలుగొందుతున్న ప్రజ్ఞ ఏకమే అని ప్రజ్ఞానం బ్రహ్మ అను శబ్దము యొక్క పరమార్థాన్ని తెలియజేశారు. అలాగే **తత్ బ్రహ్మమేవాస్మి** అన్న మహావాక్యంలో తత్ విచారము, **తత్త్వమసి** అన్న మహావాక్యంలో త్వం గా ఉన్న తత్ పరబ్రహ్మవిచారము, **అయమాత్మా** బ్రహ్మ అను మహావాక్యంలో జీవాత్మగా ప్రదర్శితమౌతున్న బ్రహ్మవిచారము ఆ ఉపనిషత్తులో చక్కగా వివరింపబడింది. పూర్ణబోధనకు కారణమైన శ్రవణ, మనన, నిధిధ్యాసములు, కేవలబోధస్వరూప - స్వస్వరూపానుభవమునకు ఉపాయములు. మహావాక్యముల బోధ షడంగములతో కలసి శిష్యునకు ఉపదేశించాలన్నమార్గం షడంగముల మహావాక్యమంత్రోపాసన, అంగన్యాస-కరన్యాసములు, మహావాక్య తత్త్వార్థము స్పష్టంగా చెప్పబడింది.

పరమశివుని రహస్యోనిషత్ విషయములనువిని వ్యాసభగవానుని కుమారుడైన సుకుడు దేహాత్మతత్త్వమును అధిగమించి, విశ్వాత్మత్వమునుపొంది సర్మవాత్ముడై, అఖిలాండాత్మ స్వరూపస్వభావుడై వెలుగొందుతూ ఉన్నాడు.

ఈ విధంగా ఉపనయనదీక్షలోఉన్న శుకునకు పరమేశ్వరుడు అనుగ్రహించిన రహస్యోపనిషత్తు తెలుసుకున్నంత మాత్రమున జీవునకు సాక్షాత్ మోక్షం లభిస్తుంది. నీవు అను రూపంలో ఎదురుగా కనిపిస్తున్నదంతా తత్ — పరమాత్మయే అను స్వానుభవము స్వాభావికమౌతుంది.

స్వస్తి

# శుకరహస్యోపనిషత్

శ్లో. ప్రజ్ఞానాది మహావాక్యరహస్యాది కలేవరం ।
వికలేవరకైవల్యం త్రిపాద్రామమహం భజే ॥

ఓం సహనావవతు । సహ నౌ భునక్తు । సహవీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ శుకరహస్యోపనిషత్ ప్రారంభః**

అథాతో రహస్యోపనిషదం వ్యాఖ్యాస్యామో దేవర్షయో
బ్రహ్మాణం సంపూజ్య ప్రణిపత్య పప్రచ్ఛుర్భగవన్నస్మాకం
రహస్యోపనిషదం బ్రూహీతి । సోఽబ్రవీత్ ।
పురా వ్యాసో మహాతేజాః సర్వవేదతపోనిధిః ।
ప్రణిపత్య శివం సాంబం కృతాంజలిరువాచ హ ॥ ॥ 1 ॥

**శ్రీవేదవ్యాస ఉవాచ**

దేవదేవ మహాప్రాజ్ఞ పాశచ్ఛేదదృఢవ్రత ।
శుకస్య మమ పుత్రస్య వేదసంస్కారకర్మణి ॥ ॥ 2 ॥

బ్రహ్మోపదేశకాలోఽయమిదానీం సముపస్థితః ।
బ్రహ్మోపదేశః కర్తవ్యో భవతాద్య జగద్గురో ॥ ॥ 3 ॥

**ఈశ్వర ఉవాచ**

మయోపదిష్టే కైవల్యే సాక్షాద్బ్రహ్మణి శాశ్వతే ।
విహాయ పుత్రో నిర్వేదాత్ప్రకాశం యాస్యతి స్వయమ్ ॥ ॥ 4 ॥

**శ్రీవేదవ్యాస ఉవాచ**

యథా తథా వా భవతు హ్యుపనయనకర్మణి ।
ఉపదిష్టే మమ సుతే బ్రహ్మణి త్వత్ప్రసాదతః ॥ ॥ 5 ॥

సర్వజ్ఞో భవతు క్షిప్రం మమ పుత్రో మహేశ్వర ।
తవ ప్రసాదసంపన్నో లభేన్ముక్తిం చతుర్విధామ్ ॥ ॥ 6 ॥

తచ్ఛృత్వా వ్యాసవచనం సర్వదేవర్షిసంసది ।
ఉపదేష్టుం స్థితః శంభుః సాంబో దివ్యాసనే ముదా ॥ ॥ 7 ॥

కృతకృత్యః శుకస్తత్ర సమాగత్య సుభక్తిమాన్ ।
తస్మాత్స ప్రణవం లబ్ధ్వా పునరిత్యబ్రవీచ్ఛివమ్ ॥ ॥ 8 ॥

**శ్రీశుక ఉవాచ**

దేవాదిదేవ సర్వజ్ఞ సచ్చిదానందలక్షణ ।
ఉమారమణ భూతేశ ప్రసీద కరుణానిధే ॥ ॥ 9 ॥

ఉపదిష్టం పరబ్రహ్మ ప్రణవాంతర్గతం పరం ।
తత్త్వమస్యాదివాక్యానాం ప్రజ్ఞాదీనాం విశేషతః ॥ ॥ 10 ॥

శ్రోతుమిచ్ఛామి తత్త్వేన షడంగాని యథాక్రమం ।
వక్తవ్యాని రహస్యాని కృపయాద్య సదాశివ ॥ ॥ 11 ॥

**శ్రీసదాశివ ఉవాచ**

సాధు సాధు మహాప్రాజ్ఞ శుకజ్ఞాననిధే మునే ।
ప్రష్టవ్యం తు త్వయా పృష్టం రహస్యం వేదగర్భితమ్ ॥ ॥ 12 ॥

రహస్యోపనిషన్నామ్నా సషడంగమిహోచ్యతే ।
యస్య విజ్ఞానమాత్రేణ మోక్షః సాక్షాన్న సంశయః ॥ ॥ 13 ॥

అంగహీనాని వాక్యాని గురుర్నోపదిశేత్పునః ।
స షడంగాన్యుపదిశేన్మహావాక్యాని కృత్స్నశః ॥ ॥ 14 ॥

చతుర్ణామపి వేదానాం యథోపనిషదః శిరః ।
ఇయం రహస్యోపనిషత్తథోపనిషదాం శిరః ॥ ॥ 15 ॥

రహస్యోపనిషద్బ్రహ్మ ధ్యాతం యేన విపశ్చితా ।
తీర్థైర్మంత్రైః శ్రుతైర్జప్యైస్తస్య కిం పుణ్యహేతుభిః ॥ ॥ 16 ॥

వాక్యార్థస్య విచారేణ యదాప్నోతి శరచ్ఛతం ।
ఏకవారజపేనైవ ఋష్యాదిధ్యానతశ్చ యత్ ॥ ॥ 17 ॥

ఓం అస్య శ్రీమహావాక్యమహామంత్రస్య హంస ఋషిః ।
అవ్యక్తగాయత్రీ ఛందః । పరమహంసో దేవతా । హం బీజం ।
సః శక్తిః । సోఽహం కీలకం । మమ పరమహంసప్రీత్యర్థే
మహావాక్యజపే వినియోగః । సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ
అంగుష్ఠాభ్యాం నమః । నిత్యానందో బ్రహ్మ తర్జనీభ్యాం స్వాహా ।
నిత్యానందమయం బ్రహ్మ మధ్యమాభ్యాం వషట్ ।
యో వై భూమా అనామికాభ్యాం హుమ్ ।
యో వై భూమాధిపతిః కనిష్ఠికాభ్యాం వౌషట్ ।
ఏకమేవాద్వితీయం బ్రహ్మ కరతలకరపృష్ఠాభ్యాం ఫట్ ॥

సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ హృదయాయ నమః ।
నిత్యానందో బ్రహ్మ శిరసే స్వాహా ।
నిత్యానందమయం బ్రహ్మ శిఖాయై వషట్ ।

యో వై భూమా కవచాయ హుమ్ ।
యో వై భూమాధిపతిః నేత్రత్రయాయ వౌషట్ ।
ఏకమేవాద్వితీయం బ్రహ్మ అస్త్రాయ ఫట్ ।
భూర్భువస్సువరోమితి దిగ్బంధః ।

## ధ్యానం

నిత్యానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
విశ్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యం ॥
ఏకం నిత్యం విమలమచలం సర్వధీ సాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి ॥ ॥ 1 ॥

అథ మహావాక్యాని చత్వారి । యథా ।

ఓం ప్రజ్ఞానం బ్రహ్మ ॥ ॥ 1 ॥

ఓం అహం బ్రహ్మాస్మి ॥ ॥ 2 ॥

ఓం తత్త్వమసి ॥ ॥ 3 ॥

ఓం అయమాత్మా బ్రహ్మ ॥ ॥ 4 ॥

తత్త్వమసీత్యభేదవాచకమిదం యే జపంతి
తే శివస్సాయుజ్యముక్తిభాజో భవంతి ॥

తత్పదమహామంత్రస్య । పరమహంసః ఋషిః । అవ్యక్తగాయత్రీ ఛందః ।
పరమహంసో దేవతా । హం బీజం । సః శక్తిః । సోఽహం కీలకం ।
మమ సాయుజ్యముక్త్యర్థే జపే వినియోగః । తత్పురుషాయ
అంగుష్ఠాభ్యాం నమః । ఈశానాయ తర్జనీభ్యాం స్వాహా ।

అఘోరాయ మధ్యమాభ్యాం వషట్ । సద్యోజాతాయ
అనామికాభ్యాం హుమ్ । వామదేవాయ కనిష్ఠికాభ్యాం వౌషట్ ।
తత్పురుషేశానాఘోరసద్యోజాతవామదేవేభ్యో నమః
కరతలకరపృష్ఠాభ్యాం ఫట్ । ఏవం హృదయాదిన్యాసః ।
భూర్భువఃసువరోమితి దిగ్బంధః ॥

ధ్యానం

జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యాదతీతం శుద్ధం బుద్ధం ముక్తమప్యవ్యయం చ ।
సత్యం జ్ఞానం సచ్చిదానందరూపం ధ్యాయేదేవం తన్మహోభ్రాజమానం ॥

త్వంపద మహామంత్రస్య విష్ణుర్ఋషిః । గాయత్రీ ఛందః ।
పరమాత్మా దేవతా । ఐం బీజం । క్లీం శక్తిః । సౌః కీలకం ।
మమ ముక్త్యర్థే జపే వినియోగః । వాసుదేవాయ అంగుష్ఠాభ్యాం నమః ।
సంకర్షణాయ తర్జనీభ్యాం స్వాహా । ప్రద్యుమ్నాయ మధ్యమాభ్యాం వషట్ ।
అనిరుద్ధాయ అనామికాభ్యాం హుమ్ । వాసుదేవాయ కనిష్ఠికాభ్యాం వౌషట్ ।
వాసుదేవసంకర్షణప్రద్యుమ్నానిరుద్ధేభ్యః కరతలకరపృష్ఠాభ్యాం ఫట్ ।
ఏవం హృదయాదిన్యాసః । భూర్భువఃసువరోమితి దిగ్బంధః ॥

ధ్యానం

జీవత్వం సర్వభూతానాం సర్వత్రాఖండవిగ్రహం ।
చిత్తాహంకారయంతారం జీవాఖ్యం త్వంపదం భజే ।

అసిపదమహామంత్రస్య మన ఋషిః । గాయత్రీ ఛందః ।
అర్ధనారీశ్వరో దేవతా । అవ్యక్తాదిర్బీజం । నృసింహః శక్తిః ।
పరమాత్మా కీలకం । జీవబ్రహ్మైక్యార్థే జపే వినియోగః ।
పృథ్వీద్వ్యణుకాయ అంగుష్ఠాభ్యాం నమః । అబ్ద్వ్యణుకాయ

తర్జనీభ్యాం స్వాహా । తేజోద్వ్యణుకాయ మధ్యమాభ్యాం వషట్ ।
వాయుద్వ్యణుకాయ అనామికాభ్యం హుమ్ । ఆకాశద్వ్యణుకాయ
కనిష్ఠికాభ్యాం వౌషట్ । పృథివ్యప్తేజోవాయ్వాకాశద్వ్యణుకేభ్యః
కరతలకరపృష్ఠాభ్యాం ఫట్ । భూర్భువఃసువరోమితి దిగ్బంధః ॥

ధ్యానం

జీవో బ్రహ్మేతి వాక్యార్థం యావదస్తి మనఃస్థితిః ।
ఐక్యం తత్త్వం లయే కుర్వంధ్యాయేదసిపదం సదా ॥

ఏవం మహావాక్యషడంగాన్యుక్తాని ।
అథ రహస్యోపనిషద్విభాగశో వాక్యార్థశ్లోకాః ప్రోచ్యంతే ।

యేనేక్షతే శృణోతీదం జిఘ్రతి వ్యాకరోతి చ ।
స్వాద్వస్వాదు విజానాతి తత్ప్రజ్ఞానముదీరితమ్ ॥ ॥ 1 ॥

చతుర్ముఖేంద్రదేవేషు మనుష్యాశ్వగవాదిషు ।
చైతన్యమేకం బ్రహ్మాతః ప్రజ్ఞానం బ్రహ్మమయ్యపి ॥ ॥ 2 ॥

పరిపూర్ణః పరాత్మాస్మిందేహే విద్యాధికారిణి ।
బుద్ధేః సాక్షితయా స్థిత్వా స్ఫురన్నహమితీర్యతే ॥ ॥ 3 ॥

స్వతః పూర్ణః పరాత్మాత్ర బ్రహ్మశబ్దేన వర్ణితః ।
అస్మీత్యైక్యపరామర్శస్తేన బ్రహ్మ భవామ్యహమ్ ॥ ॥ 4 ॥

ఏకమేవాద్వితీయం సన్నామరూపవివర్జితం ।
సృష్టేః పురాధునాప్యస్య తాదృక్త్వం తదితీర్యతే ॥ ॥ 5 ॥

శ్రోతుర్దేహేంద్రియాతీతం వస్త్వత్ర త్వంపదేరితం ।
ఏకతా గ్రాహ్యతేఽసీతి తదైక్యమనుభూయతామ్ ॥ ॥ 6 ॥

స్వప్రకాశాపరోక్షత్వమయమిత్యుక్తితో మతం ।
అహంకారాదిదేహాంతం ప్రత్యగాత్మేతి గీయతే ॥ ॥ 7 ॥

దృశ్యమానస్య సర్వస్య జగతస్తత్త్వమీర్యతే ।
బ్రహ్మశబ్దేన తద్బ్రహ్మ స్వప్రకాశాత్మరూపకమ్ ॥ ॥ 8 ॥

అనాత్మదృష్టేరవివేకనిద్రామహం మమ స్వప్నగతిం గతోఽహం ।
స్వరూపసూర్యేఽభ్యుదితే స్ఫుటోక్తేర్గురోర్మహావాక్యపదైః ప్రబుద్ధః ॥ ॥ 9 ॥

వాచ్యం లక్ష్యమితి ద్విధార్థసరణీ వాచ్యస్య హి త్వం పదే
వాచ్యం భౌతికమింద్రియాదిరపి యల్లక్ష్యం త్వమర్థశ్చ సః ।
వాచ్యం తత్పదమీశతాకృతమతిర్లక్ష్యం తు సచ్చిత్సుఖా
నందబ్రహ్మతదర్థ ఏష చ తయోరైక్యం త్వసీదం పదం ॥ ॥ 10 ॥

త్వమితి తదితి కార్యే కారణే సత్యుపాధౌ
ద్వితయమితరథైకం సచ్చిదానందరూపం ।
ఉభయవచనహేతు దేశకాలౌ చ హిత్వా
జగతి భవతి సోయం దేవదత్తో యథైకః ॥ ॥ 11 ॥

కార్యోపాధిరయం జీవః కారణోపాధిరీశ్వరః ।
కార్యకారణతాం హిత్వా పూర్ణబోధోఽవశిష్యతే ॥ ॥ 12 ॥

శ్రవణం తు గురోః పూర్వం మననం తదనంతరం ।
నిదిధ్యాసనమిత్యేతత్పూర్ణబోధస్య కారణం ॥ ॥ 13 ॥

అన్యవిద్యాపరిజ్ఞానమవశ్యం నశ్వరం భవేత్ ।
బ్రహ్మవిద్యాపరిజ్ఞానం బ్రహ్మప్రాప్తికరం స్థితమ్ ॥ ॥ 14 ॥

మహావాక్యాన్యుపదిశేత్సషడంగాని దేశికః ।
కేవలం న హి వాక్యాని బ్రహ్మణో వచనం యథా ॥ ॥ 15 ॥

**ఈశ్వర ఉవాచ**

ఏవముక్త్వా మునిశ్రేష్ఠ రహస్యోపనిషచ్ఛుక ।
మయా పిత్రానునీతేన వ్యాసేన బ్రహ్మవాదినా ॥ ॥ 16 ॥

తతో బ్రహ్మోపదిష్టం వై సచ్చిదానందలక్షణం ।
జీవన్ముక్తః సదా ధ్యాయన్నిత్యస్త్వం విహరిష్యసి ॥ ॥ 17 ॥

యో వేదాదౌ స్వరః ప్రోక్తో వేదాంతే చ ప్రతిష్ఠితః ।
తస్య ప్రకృతిలీనస్య యః పరః స మహేశ్వరః ॥ ॥ 18 ॥

ఉపదిష్టః శివేనేతి జగత్తన్మయతాం గతః ।
ఉత్థాయ ప్రణిపత్యేశం త్యక్తాశేష పరిగ్రహః ॥ ॥ 19 ॥

పరబ్రహ్మపయోరాశౌ ప్లవన్నివ యయౌ తదా ।
ప్రవ్రజంతం తమాలోక్య కృష్ణద్వైపాయనో మునిః ॥ ॥ 20 ॥

అనువ్రజన్నాజుహావ పుత్రవిశ్లేషకాతరః ।
ప్రతినేదుస్తదా సర్వే జగత్స్థావరజంగమాః ॥ ॥ 21 ॥

తచ్ఛ్రుత్వా సకలాకారం వ్యాసః సత్యవతీసుతః ।
పుత్రేణ సహితః ప్రీత్యా పరానందముపేయివాన్ ॥ ॥ 22 ॥

యో రహస్యోపనిషదమధీతే గుర్వనుగ్రహాత్ ।
సర్వపాపవినిర్ముక్తః సాక్షాత్కైవల్యమశ్నుతే
సాక్షాత్కైవల్యమశ్నుత ఇత్యుపనిషత్ ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినాధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి శుకరహస్యోపనిషత్సమాప్తః**